క్లుప్తంగా

వృద్ధురాలిని కుమార్తెకు అప్పగింత

మిర్యాలగూడ టౌన్ : రెండు రోజుల క్రితం పట్టణంలోని న్యూ అమ్మ ఆస్పత్రి వద్ద ఉన్న పోలేపల్లి లక్ష్మమ్మ అనే వృద్ధురాలిని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ స్థానిక వాసవి క్లబ్ ఐపీసీ మిట్టపల్లి విజయభాస్కర్‌రావు సహకారంతో మండలంలోని అవంతిపురం వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఈవిషయం తెలుసుకున్న పోలేపల్లి లక్ష్మమ్మ కుమార్తె నాగమణి హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు వచ్చి మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించింది. వాసవి క్లబ్ ఐపీసీ విజయభాస్కర్‌రావు ఆశ్రమం నిర్వాహకుడు హోకుడు అనంతరెడ్డితో పోలేపల్లి లక్ష్మమ్మను ఆమె కుమార్తె నాగమణికి అప్పగించారు. తన తల్లిని ఆశ్రమంలో చేర్పించడంతో పాటు వృద్ధాశ్రమంలో చేర్చుకున్నందుకు ఆమె ఆశ్రమ నిర్వాహకులకు, వాసవి క్లబ్‌కు, మున్సిపల్ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

కిషన్ నాయక్‌కు నంది అవార్డు



అవార్డు స్వీకరిస్తున్న కిషన్‌నాయక్

డిండి : మండల పరిధిలోని కొత్తతండాకు చెందిన సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్‌నాయక్ శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఫిలీం ఫెస్టివల్ ఉగాది పురస్కారాల సందర్భంగా నంది అవార్డు అందుకున్నారు. సమాజ పరిరక్షణ కోసం సామాన్య ప్రజలకు ప్రశ్నించే అధికారం ఉందని, ప్రభుత్వ అధికారి ప్రజలకోసమే పని చేసే విధంగా చట్టాలు రూపొందించినట్లు తెలిపారు. కిషన్‌నాయక్ నంది అవార్డు అందుకోవడంపై మండల ప్రజలు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

డిండి : ఎలాంటి అనమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ.రాజు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం చింతపల్లి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మండలానికి రెండు ట్రాక్టర్‌లలో ఇసుకను తరలిస్తున్నారు. అప్పటి వరకే సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడి చేసి కొత్త తండా సమీపంలో పట్టుకున్నారు. ఈ మేరకు ట్రాక్టర్ నడుపుతున్న చింతపల్లి గ్రామానికి చెందిన హరీష్, చంద్రశేఖర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేసవి రిలీఫ్ సెంటర్ ప్రారంభం


వేసవి రిలీఫ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : పట్టణంలోని పన్నాలగూడెం మూల మలుపు వద్ద జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉపశమనం (చలివేంద్రం)ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కసుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, సెంటర్ దాత అజీం, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, వేదిక ప్రతినిధులు గంగాధర భద్రయ్య, శంకర్, వంటిపాక నగేష్, కోకిల, చల్లోజు శ్రీనివాస్, విజయలక్ష్మీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ


పంచాంగ ఆవిష్కరిస్తున్న అర్చకులు

శాలిగౌరారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ స్థానాచార్యులు డాక్టర్ శేషభట్టర్ లక్ష్మణమూర్తి రూపొందించిన పంచాంగాన్ని ఆదివారం గ్రామపెద్దల సమక్షంలో ఆవిష్కరించారు. దూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటరామశర్మ, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పంచాంగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, దూప దీప నైవేద్య అర్చక సంఘం మండల ప్రతినిధులు శేషభట్టర్ రత్నమాచార్యులు, నర్సింహాచార్యులు, జగన్మోహనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కాల్వల వెంట మొక్కలు పెంచరూ..

- ఏఎమ్మార్పీ కాల్వల వెంట మొక్కలు నాటాలని ప్రతిపాదన
- రైతుల అభ్యంతరాలతో ముందుకు సాగని పనులు
- హరితహారంలో నాటేందుకు ప్రణాళికలు


మొక్కలు నాటేందుకు అనువుగా ఉన్న ఏఎమ్మార్పీ డీ 25 మేజర్ కాల్వ

గుర్రంపోడు : ఏఎమ్మార్పీ కాల్వల వెంబడి మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలన్న 20 ఏళ్ల కిందటి సంకల్పం నేటికి అమలు కాలేదు. అప్పటి కలెక్టర్ మనోహర్ ప్రసాద్ ప్రధాన కాల్వను పరిశీలించిన సందర్భంగా కాల్వ పొడవుగా చెట్లు నాటాలని అప్పట్లోనే ప్రతిపాదించినా ఆచరణకు నోచుకోలేదు. హరితహారం పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి నర్సరీలు విరివిగా గ్రామ స్థాయిలోనే ఏర్పాటు చేయడం వల్ల మొక్కల లభ్యత పెరిగింది. ఏటా కాల్వ వెంబడి చెట్లు నాటాలనే ప్రతిపాదనలు ఉన్నా అరకొరగా అమలు జరిగినా నాటిన మొక్కలు బతికిన దాఖలాలు లేవు. కొన్ని చోట్ల నాటిన మొక్కలు పక్క రైతులు తొలగించగా మరికొన్ని చోట పక్క రైతుల అభ్యంతరాలతో గుంతలు తవ్వకానికే పరిమితమై మొక్కలు నాటడం జరగలేదు.

భూముల ఆక్రమణలతో అడ్డంకులు

ఏఎమ్మార్పీలో 130 కిలోమీటర్ల ప్రధాన కాల్వ, 250 కిలోమీటర్ల పొడవునా మేజర్ల వెంట మొక్కలు నాటే పక్రియకు రెవెన్యూ, నీటిపారుదల శాఖలు, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య సమన్వయ లోపాలతో ముందుకు సాగడం లేదు. కాల్వల వెంబడి కంపచెట్లు, రైతుల ఆక్రమణలు సమస్యగా మారాయి. దీన్ని అధిగమించేందుకు రెవెన్యూ శాఖ సర్వేయర్ల ద్వారా హద్దులు నిర్ణయించి నీటి పారుదల శాఖ అధికారులు ఆయా కాల్వల వెంట పక్క రైతుల ఆక్రమణలు తొలగించి దారి పక్కగా ట్రెంచ్‌లు త్రవ్వించి అప్పగిస్తే గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటాల్సి ఉంది. రెవెన్యూ శాఖలో సర్వేయర్ల కొరత, నీటిపారుదల శాఖలో సిబ్బంది కొరతతో కాల్వల హద్దులు నిర్ణయించడం ముందుకుసాగడం లేదు. గత రెండేళ్ల కిందట మొక్కలు నాటే ప్రయత్నాన్ని ఆక్రమణలోని పక్క రైతులు అభ్యంతరం తెల్పడంతో నిలిచిపోయింది.

మాయమవుతున్న మహావృక్షాలు

కాల్వల వెంట సహజంగా పెరిగి పెద్ద వృక్షాలుగా ఉన్న వాటిని పక్క రైతులు యథేచ్ఛగా అమ్మేసుకుంటున్నా అటవీశాఖ అధికారులకు పట్టడం లేదు. కొత్తగా మొక్కలు నాటడం దేవుడెరుగు ఉన్న మొక్కలు మాయమవుతున్నాయని నీటిపారుదల శాఖ అధికారులు అంటున్నారు. సొంత భూమిలో పెంచుకున్న చెట్లు కొట్టాలంటేనే అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలి. అలాంటిది ప్రభుత్వ భూమిలోని చెట్లు కొట్టేసుకుంటుండటంతో సిబ్బంది కొరతతో అధికారులు ఏమీ చేయలేకపోతున్నారు. ఆయా కాల్వల పరిధిలోని గ్రామ పంచాయతీలు మొక్కలు నాటే పక్రియకు బాధ్యత వహించాలని అధికారులు సూచించినా సర్పంచ్‌లు పట్టించుకోక పోవడంతో మొక్కలు నాటలేదు. కొన్ని చోట్ల గతంలో ఉపాధిహామీ కూలీలతో గుంతలు తవ్వి వదిలేశారు. వచ్చే వానాకాలంలో చేపట్టే హరితహారంలో కాల్వల వెంబడి మొక్కలు నాటేందుకు ప్రయత్నిస్తామని ఉపాధి హామీ పథక ఏపీఓ కంచర్ల గోపాల్‌రెడ్డి తెలిపారు.

> **మొక్కలు నాటేందుకు కాల్వల వివరాలు ఇస్తాం**
>
> 
>
> మొక్కలు నాటేందుకు సంబంధిత అధికారులు వివరాలు కోరితే కాల్వల వివరాలను అందిస్తాం. గతంలో మేజర్ల వెంట కంపచెట్లు మూసుకుని ఉండి మొక్కలు నాటడం సమస్యగా ఉండేది. ఇప్పుడు ఇటీవల మేజర్ కాల్వ వెంబడి కంపచెట్లు తొలగించాం.
>
> – శ్రీనివాస రావు, ఏఈ, నీటిపారుదల శాఖ

నేటి నుంచి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

గుర్రంపోడు : మండలకేంద్రంలోని శ్రీదేవీ భూదేవీ సమేత కల్యాణ వార్షికోత్సవ జాతరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 31న గణపతి పూజ, దీపారాధన, గ్రామదేవతలకు తోరణాలు, ఏప్రిల్ ఒకటిన స్వామివారి కల్యాణం, అన్నదాన కార్యక్రమం, రథోత్సవం, 2న బొడ్రాయి వార్షికోత్సవం, గ్రామదేవతలకు నైవేద్యం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన చైర్మన్ జాలపెద్ద సత్తయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, మాజీ ఎంపీటీసీ కుప్ప రాములు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు జాలచినసత్తయ్య యాదవ్, వెలుగు యాదయ్య, రావుల సైదులు గౌడ్, మేడి వెంకన్న, వెలుగు సత్యనారాయణ, పోలెపల్లి భద్రయ్య, శంకర్ గౌడ్, అంజయ్య పాల్గొన్నారు.


ఉత్సవాల సందర్భంగా కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

కబడ్డీ పోటీలు ప్రారంభం

దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆదివారం రాత్రి స్థానిక నాయకులు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సవాలు, జాతర సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించడం మంచి సాంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు షేక్ సయ్యద్ మియా, జాలచినసత్తయ్య యాదవ్, పగిళ్ల లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

యువత సేవాగుణం కలిగి ఉండాలి

మేళ్లచెరువు : యువత సేవాగుణం కలిగిఉండాలని ఎస్ఐ పరమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని జగ్గుతండాలో బాణోతు సైదానాయక్ జ్ఞాపకార్థంగా వారి కుమారులు సుధాకర్‌నాయక్, ప్రసాద్‌నాయక్‌ల ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత గ్రామాభివృద్ధికి కృషిచేయాలన్నారు. ప్రజలకు ఉచితంగా తాగునీరు అందించడం పట్ల వారిని అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టె సైదేశ్వరరావు, మాజీ సర్పంచ్ బాణోతు బాబు, మాజీ ఎంపీటీసీ టీకం, జయరాంనాయక్, రామారావు, వంశీ, మురళీ, సైదా, విజయ, మంజుల, బుర్రా శ్రీనివాస్, సహదేవ, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, గోపి, నాగ, జాను తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే యువతకు భవిష్యత్


బంకాపురంలో ఓపెన్ జిమ్ ప్రారంభిస్తున్న మురళీకృష్ణ, తదితరులు

నిడమనూరు : చదువుతోనే యువతకు భవిష్యత్ ఉంటుందని బంకాపురం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మురళీకృష్ణ అన్నారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో సీనియర్ డైరెక్టర్‌గా ఉంటూ సొంత గ్రామంలో అమ్మనాన్న ఫౌండేషన్ సలహాదారుగా ఉంటూ సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిడమనూరు మండలంలోని బంకాపురంలో యువతకు మెరుగైన ఉపాధికోసం పోలీసు తదితర ఉద్యోగాలు పొందేలా బంకాపురం గ్రామంలో ఓపెన్ జిమ్‌ను మురళీకృష్ణ ఆర్థిక సహకారంతో ప్రారంభించారు. యువతకు క్రీడలకోసం ఆట పరికరాలు, ఫ్రీజర్ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మనాన్న ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి గ్రామ పెద్దలు ఉన్నం చిన వెంకటేశ్వర్లు, రాయపేటి పేరయ్య, యాదగిరి, రమేష్, శ్రీనివాసరావు, లింగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్


నాగార్జున సాగర్ : అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు


మిర్యాలగూడ : వాడపల్లి స్టేషన్‌లో సీపీఎం నాయకులు

నాగార్జునసాగర్ : హుజూర్‌నగర్‌లో నిర్వహించే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో నందికొండ మున్సిపాలిటీ మాజీకౌన్సిలర్ రమేశ్‌జీ కొంపెల్లి రామస్వామి, పిట్టసైదులు తదితరులు ఉన్నారు.

కొండమల్లేపల్లి : హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ఆదివారం కొండమల్లేపల్లి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, రమావత్ శ్రీనునాయక్, రమావత్ దీప్లానాయక్, శంకర్ నాయక్, లచ్చిరాంనాయక్, బాలునాయక్, ఆంబోతు శంకర్‌నాయక్, హనుమంతునాయక్, మునినాయక్ తదితరులున్నారు.

సీపీఎం నాయకుల ముందస్తు అరెస్ట్

మిర్యాలగూడ : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా దామరచర్ల మండలంలోని సీపీఎం నేతలను పోలీసులు ఆదివారం ముందస్తు అరెస్ట్ చేసి వాడపల్లి స్టేషన్‌కు తరలించారు. సీపీఎం నాయకుడు బైరం దయానంద్ మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని, నిరంతరం ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను అరెస్ట్ చేయడం సరైనది కాదని తెలిపారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

త్రిపురారం : హుజూర్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్‌లను త్రిపురారం పోలీసులు ఆదివారం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందదర్భంగా పలువురు మాజీ సర్పంచ్‌లను త్రిపురారం పోలీస్ స్టేషన్‌కు తీసుకవచ్చి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

నాగార్జునసాగర్ : రంజాన్ పండుగను పురస్కరించుకోని నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీలో ముస్లిం మైనార్టీ, యూనిట్ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో పేదలకు ముస్లింకు ఆదివారం రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. మైనార్టీ ఎంప్లాయీ స్ వెల్ఫేర్ అసోషియేషన్ బిల్డింగ్(ఈఈ25)లో 20 పేదకుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు సయ్యద్ షబ్బీర్, గౌస్, రహ్మత్‌అలీ, ఎండీ మజ్జు, నాగూర్, నజీర్, భాష, షరీఫ్, చంటి పాల్గొన్నారు.

మిర్యాలగూడ : రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని అశోక్‌నగర్ 23వ వార్డులో ఆదివారం కాంగ్రెస్ వార్డు ఇన్‌చార్జ్ మహమ్మద్ ఆరీఫ్ పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ రఫి, పాల్గొన్నారు.


రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ముస్లిం, మైనార్టీ అసోసియేషన్ నాయకులు

ఇష్టానుసారంగా వాహనాల పార్కింగ్


రోడ్డుపై ఇష్టానుసారంగా పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో సెంట్రల్ బ్యాంకు ఎదుట జాతీయ రహదారి 167ను ఆనుకొని ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేశారు. దీంతో పాదాచారులకు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ వైపు హోటల్ ఎదుట బ్యాంకుల ఎదుట ఇబ్బడి ముబ్బడిగా ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడంతో జాతీయ రహదారిపై పక్కనే యూటర్న్ తీసుకునే అవకాశం ఉండడంతో ఎక్కువ ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉంది. గత ఏడాది ఇదే బ్యాంకు ఎదుట ఓ బొలెరో వాహనం ఢీకొని ఓ వ్యక్తి మరణించిన ఘటన చోటు చేసుకుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనాల పార్కింగ్ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని పాదాచారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఊరూరా ‘విశ్వావసు నామ’ వేడుకలు


డిండి : పంచాంగం చదివి వినిపిస్తున్న పురోహితుడు శ్రీనివాస్‌శర్మ


అడవిదేవులపల్లి : ముత్యాలమ్మ అంకాలమ్మ దేవాలయంలో..

మిర్యాలగూడ: పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆ సంఘం భవనంలో ఆదివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పంచాంగ శ్రవణం చదివి ఆయా రాశుల ఆదాయ, వ్యయాలు, లాభ, నష్టాలను వివరించారు. కార్యక్రమంలో సంఘం కన్వీనర్ బావండ్ల పాండు, ఆ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి రామప్రసాద్, మిరియాల కృష్ణయ్య, కోడి జనార్ధన్ పాల్గొన్నారు.

వినాయక ఆలయంలో..

శ్రీవిశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా పట్టణంలోని గణేశ్ మార్కెట్‌లోని వినాయక ఆలయంలో సాయంత్రం భైరవభట్ల రాంబాబుశర్మ ఆధ్వర్యంలో పంచాంగ పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగుబండి విశ్వనాధం, యాదగిరి, వాసు, మురళి, శ్రీనివాస్, శంకర్, రామలింగం, దాములూరి రవిశర్మ పాల్గొన్నారు.

హాలియా : తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసు నామసంవత్సరంలో ప్రజలకు అన్ని శుభాలు, విజయాలు సిద్ధించాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ఉగాది పచ్చడి సేవించించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డిని యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి, నరసింహ, అరవింద్ చౌదరి, రాజశేఖర్ ఉన్నారు.

దేవరకొండ : ఉగాది పర్వదిన వేడుకలను ఆదివారం దేవరకొండలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మార్కేండేయ స్వామి దేవాయంలో కమిటీ సభ్యులు మొక్కలు నాటారు. పట్టణంలోని పలు దేవాలయాల్లో పంచాగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరాన్ని ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి చేయడంతో పాటు ఆయా దేవాలయాల్లో పంచాంగ శ్రవణం జరిపారు.

యూటీఎఫ్ కార్యాలయంలో..

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మిర్యాలగూడ డివిజన్ ఆధ్వర్యంలో ఉగాది సంబురాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక యూటీఎఫ్ భవనంలో ఉగాది పచ్చడిని అందజేశారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాస చారి, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయకులు చిన వెంకన్న, వేదశ్రీ, జగదీష్‌చంద్ర, రమణారెడ్డి, కేశవులు, మంగ్యానాయక్, జయరాజు, రజియా, సత్యనారాయణ, ఉస్మాన్‌అలీ, మధు, అంజ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరి : పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు


మిర్యాలగూడ : వినాయక ఆలయం వద్ద


మిర్యాలగూడ అర్బన్ : యూటీఎఫ్ కార్యాలయంలో..

డిండి : విశ్వనామ సంవత్సర ఉగాది వేడుకలు మండలంలో ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పురోహితులు మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో శ్రీనివాస్‌శర్మ, చెర్కుపల్లిలో అజయ్‌శర్మ ప్రజలకు నూతన పంచాంగం చదివి వినిపించారు.

హాలియా : ఉగాది పండుగ వేడుకలను ఆదివారం అనుముల మండలంతో పాటు హాలియా మున్సిపాలిటీలో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. పండుగ సందర్భంగా ప్రజలు ఇంటి గుమ్మటాలకు మామిడి తోరణాలు కట్టి, ఉగాది పచ్చడిని ఆరగించారు. వేకువ జాము నుంచే భక్తులు పలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో వెంకటాచార్యులు, రమణశర్మ ఆధ్వర్యంలో పంచాగ శ్రవణాన్ని చదివి ప్రజలకు రాశీ ఫలాలను తెలియజేశారు. అదే విధంగా సాయిబాబా ఆలయంలో పురోహితులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని చదివి ప్రజలకు రాశీ ఫలాలను తెలియజేశారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం సమయాలలో ఆయా గ్రామాలలో బ్రాహ్మణులచే పంచాంగ శ్రవణం నిర్వహించారు.

పెద్దవూర : ఉగాది పర్వదినాన్ని ఆదివారం మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సాయంత్రం సమయంలో బ్రాహ్మణులతో పంచాంగం చెప్పించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి విజయనారసింహచార్యులు, మాజీ ఎంపీటీసీ అంజయ్య, ములసయ్య, ఐ.వెంకటయ్య, సైదిరెడ్డి, పాల్గొన్నారు.

నిడమనూరు : తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా ఆలయాలను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొన్నారు. దేవాదాయ శాఖా పరిధిలోని తుమ్మడం వేంకటేశ్వర స్వామి, మార్తువారిగూడెం శ్రీ కోటమైసమ్మ ఆలయాలను పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొన్నారు. ఉగాది సందర్భంగా నిడమనూరు రామాలయంలో పంచాగ శ్రవణంలో స్థానిక నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఆదివారం ఉగాది పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని దేవాలయాల్లో పండితుల సమక్షంలో నిర్వహించిన పంచాంగ శ్రవనంలో పంచాగాలు తెలుసుకున్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని అంకలమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో యడవల్లి సత్యనారాయణశర్మ, యడవల్లి కృష్ణశర్మల ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త మర్రెడ్డి, గోసగాని హనుమంతు, గుండా సీతారామయ్య, బండి అంజనేయులు, పుల్లారావు, తదితరులున్నారు.

చింతపల్లి: మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో నూతన సంవత్సరం ఉగాది వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో పంచాంగ శ్రవణం పండితులు నిర్వహించగా మండల పరిధిలోని కురుమేడు, మాల్ వెంకటేశ్వర్ నగర్, రాంనగర్, పంచాంగం శ్రవణం చేశారు.

ప్రమోద సాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

చిట్యాల : పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయం ఆవరణలో ఉగాది పర్వదినం సందర్భంగా ప్రమోద సాహితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు తమ కవితలను వినిపించారు. అనంతరం ఉగాది పురస్కారాలకు ఎంపికైన డాక్టర్ సాగర్ల సత్తయ్య, పాటి మోహన్‌రెడ్డి, సర్దార్ బహదూర్ సింగ్, మిర్యాల ప్రకాష్‌లను ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, రిటైర్డ్ జడ్జి కుకుడాల లక్ష్మణ్ శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ప్రమోద సాహితి అధ్యక్షుడు కందిమళ్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కవి సమ్మేళనంలో ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, సాహితి సమితి ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, గౌరవ సలహాదారులు కుకుడాల గోవర్ధన్, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, అలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, వనమా వెంకటేశ్వర్లు, సిలివేరు నర్సింహ, దాసరి శ్రీరాములు, సిలివేరు యాదగిరి పాల్గొన్నారు.


సమ్మేళనంలో కవితలు వినిపిస్తున్న కవులు